క్లుప్తంగా

పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో ఉండాలి

అశ్వాపురం: కాంగ్రెస్ పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో ఉండాలని, పార్టీ నిర్ణయాలు గౌరవించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే, ఇతర పార్టీ నాయకులపై దుష్ప్రచారాలు చేయడం, సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టించడం, ఇతర పార్టీల నాయకులతో కలిసి రాజకీయాలు చేయడం వంటివాటి ద్వారా పార్టీ పరమైన క్రమశిక్షణ చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, గాదె వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు బట్టా సత్యనారాయణ, పాడియం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సేవా భావం ఉండాలి

అశ్వారావుపేటరూరల్: విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చుకోవాలని, అవకాశాన్ని బట్టి నిరుపేదలకు చిన్నపాటి సాయాలైన బాధ్యతగా చేయాలని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కోఆర్డినేటర్ డాక్టర్ రాం ప్రసాద్ అన్నారు. గురువారం ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో భాగంగా అశ్వారావుపేటలోని అమ్మ సేవా సదనాన్ని వ్యవసాయ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు, సిబ్బంది సందర్శించారు. ఈ సందర్భంగా అనాథశ్రమంలోని వృద్ధులతో మాట్లాడి వారి బాగోగులు గురించి స్వయంగా తెలుసుకున్నారు. ఆ తర్వాత వృద్ధులకు పండ్లు, స్వీట్లు, ఇతర నిత్యావసరాలను అందించారు. అనంతరం వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు వాటి నిర్వహణపై వర్క్‌షాప్ నిర్వహించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృషి నేత్ర వ్యవసాయ ఈ-మ్యాగ్జిన్ సంపాదకులు శ్రీకాంత్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమాల్లో కళాశాల ప్రొఫెసర్లు కె.కోటేశ్వర్, డాక్టర్ రెడ్డిప్రియ, డాక్టర్ టి.శ్రావణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

'చెకుముకి' పరీక్ష..

కరకగూడెం: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించే 'చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్'ద్వారా వారిలో శాస్త్రీయ ఆసక్తిని పెంపొందించడమే కాకుండా వారి సృజనాత్మకతకు పదును పెట్టినట్లు అవుతుందని కరకగూడెం ఎంఈఓ గడ్డం మంజుల పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె గురువారం భట్టుపల్లి కేజీబీవీ పాఠశాలలో ఆ టాలెంట్ టెస్టుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగ ప్రసాద్, ఎంపీడీఓ కుమార్, ఆర్ఐ కృష్ణ ప్రసాద్, జన విజ్ఞాన వేదిక స్టేట్ కల్చరల్ సెక్రెటరీ లింగంపల్లి దయానందం, భట్టుపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం మోహన్ బాబు, కేజీబీవీ ఎస్‌వో శ్రీదేవి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేతి రుమాళ్ల పంపిణీ

దమ్మపేట: మండలంలోని లింగాలపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు చేతి రుమాళ్లను పంపిణీ చేశారు. గురువారం వికాస తరంగిణి జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో పిల్లల పరిశుభ్రత నిమిత్తం 100 మంది విద్యార్థులకు చేతి రుమాళ్లను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, ఎమ్మెల్యే జారే సతీమణి వరలక్ష్మి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పీఎస్ఎస్‌వి ప్రసాద్, ఉపాధ్యాయులు హీరాలాల్, నాగమణి, గ్రామ పెద్ద సోయం నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

దమ్మపేట: మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు రూ.25 వేలను విరాళంగా అందజేశారు. గురువారం మండలంలోని తాటిసుబ్బన్నగూడెం గ్రామంలోని నివాసంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చాను, శివాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. స్పందించిన మెచ్చా, రూ.25,000లను ఆర్థిక సహాయంగా అందజేయగా, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీరాముల వెంకటేశ్వరరావు, జానకి రామాచారి, సత్యనారాయణ, జనార్దనరావు, చక్రధరరావులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం

అశ్వారావుపేటరూరల్: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని స్థానిక మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు అన్నారు. అశ్వారావుపేటలోని గొడబజారుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆరేపల్లి బాబురావు గౌడ్ ఇటీవలె గుండెపోటుతో మృతి చెందగా.. గురువారం దశదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు వేర్వేరుగా హాజరై, మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాశ్‌రావు, నాయకులు మందపాటి మోహన్ రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, మోటూరి మోహన్, నక్కా రాంబాబు, చరణ్ పాల్గొన్నారు.

కుక్కల బెడద తీరేదెన్నడో..?

- గుంపులుగా తిరుగుతున్న శునకాలు
- పిల్లలు, వృద్ధులపై దాడులు
- తాజాగా గాయపడ్డ చిన్నారి

మణుగూరు రూరల్: మణుగూరు పట్టణంలో రోజు రోజుకూ కుక్కల బెడద ఎక్కువైపోతోంది. పట్టణ ప్రధాన వెంబడితో వీధుల్లో సైతం కుక్కలు గుంపులు గుంపులుగా స్వైరవిహారం చేస్తూ.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతీ ఒక్కరిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి.

గతంలో గ్రామపంచాయతీలు, పట్టణ ప్రాంతాల్లో వీధి కుక్కల పట్టుకుని సుదూర అటవీ ప్రాంతాల్లో వదిలిపెట్టేవారు. కానీ ప్రస్తుతం కుక్కలు దాడులు చేస్తూ గాయపరుస్తున్నా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టనట్లు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కుక్కల దాడిలో ఇప్పటికే అనేకమంది గాయాలపాలై ఆస్పత్రుల్లో వైద్యచికిత్సలు పొందుతున్నారు. ప్రధానంగా చికెన్, చేపల దుకాణాల వద్ద కుక్కలు గుంపులుగా విహరిస్తూ అటుగా వచ్చిపోయే ప్రజలపై దాడి చేస్తున్నాయి. పలు వీధుల్లో సైతం కుక్కల గుంపులుగా ఉంటూ చిన్న పిల్లలు, వాహనదారులను వెంబడించి మరీ గాయపరుస్తున్నాయి. కుక్కల దాటికి పలు ప్రాంతాల్లో ప్రజలు, చిన్నపిల్లలు ఇంటి నుండి బయటికి వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి.

చిన్నారిపై దాడి..

ఇదిలా ఉండగా.. మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయతీ సీతానగర్‌లో గురువారం గడప విక్కి–ప్రియ దంపతుల కుమార్తె జున్నుపై కుక్కలు దాడి చేశాయి. దీంతో పాప తీవ్రంగా గాయపడింది. చిన్నారిని తల్లిదండ్రులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. గత కొంతకాలంగా కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయిందని, వచ్చిపోయే వారిపై దాడులు చేస్తున్నాయని ఈ సందర్భంగా స్థానికులు వాపోయారు. మణుగూరు మున్సిపల్ కమిషనర్‌కు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కుక్కలను అరికట్టాలని కోరుతున్నారు.



గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

అధికారులు స్పందించాలి

పట్టణంలో కుక్కల బెడద ఎక్కువైపోతోంది. వీధుల్లో తిరిగే పిల్లలపై,పెద్దలపై, మార్కెట్‌కు వెళ్లే వినియోగదారులపై కుక్కలు దాడి చేసి గాయపరుస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కుక్కలను నివారించాలి.

– పి.రమేష్, విద్యార్థి

కుక్కల నుంచి కాపాడండి

కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. ఉదయాన్నే వాకింగ్ వెళ్లాలన్న కుక్కలు ఎటునుంచి వచ్చి దాడి చేస్తాయోనని భయం వేస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల నుంచి ప్రజలను కాపాడాలి.

– శ్రీనివాసరావు, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి

జాగ్రత్తలు తీసుకోవాలి

మణుగూరురూరల్: వ్యవసాయ పనుల్లో భాగంగా రైతులు విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాచలం డీఈ జీవన్‌కుమార్ సూచించారు. గురువారం మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్‌శాఖ–రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ జీవన్ కుమార్ మాట్లాడుతూ.. మోటార్ స్టార్టర్స్ వద్ద జాగ్రత్తలు పాటించాలన్నారు. కెపాసిటర్‌ను వినియోగించడం వల్ల కలిగే లాభాలను, ఆటో స్టార్టర్స్ వల్ల కలిగే నష్టాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఈ ఉమారావు, మాజీ సర్పంచ్ బాడిశ సతీష్, సొసైటీ డైరెక్టర్ మామిడిపల్లి సీతారాములు, తోటకూర కోటయ్య, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు జాగ్రత్తలు వివరిస్తున్న డీఈ జీవన్‌కుమార్

సేవలు చిరస్మరణీయం



సంతాప సభలో మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

దుమ్ముగూడెం: కమ్యూనిస్టు నాయకుడు కొర్సా రమేష్ భౌతికంగా లేకున్నా.. ఆయన చేసిన సేవలు ప్రజల హృదయంలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం ఆర్లగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ కొర్సా రమేష్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా కొర్సా రమేష్ స్తూపాన్ని ఆవిష్కరించగా పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా ఎగురవేశారు . అనంతరం జరిగిన సంతాప సభలో వారు మాట్లాడారు. అండగా ఉంటామని రమేష్ భార్య లక్ష్మి, కూతురు లిఖితకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సీపీఐ మండల కార్యదర్శి రావుల పల్లి రవికుమార్, రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరి వెంకటేశ్వర రావు, సీపీఐ నాయకులు మీసాల భాస్కర్ రావు, ఏపూరి వెంకటేశ్వరరావు,నాయుడు మహేష్, కిలిమి ఎల్లారెడ్డి, బొల్లోజు వేణు, తాటిపూడి రమేష్, సీపీఎం నాయకులు కారం పుల్లయ్య, మర్మం చంద్రయ్య, సరియం కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కుంజా శ్రీనివాస్, పిలక వెంకటరమణ రెడ్డి, ఆదివాసీ సంక్షేమ నాయకులు సాయం కామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో వలసలను అరికట్టాలి

కరకగూడెం: ఏజెన్సీలో గిరిజన చట్టాలను అమలు చేస్తూ గిరిజనేతరుల వలసలను అరికట్టాలని ఆదివాసీ రాజకీయ జేఏసీ అధ్యక్షుడు వాసం రామకృష్ణ దొర, తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి అన్నారు. ఈ మేరకు వారు ఏజెన్సీలో పకడ్బందీగా చట్టాల అమలుకు గురువారం మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లరించారు. అనంతరం ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ కట్టడాలు నిలిపివేయాలని, వాణిజ్య భవనాలను మూసి వేయించాలని కోరుతూ తహసీల్లో తహసీల్దార్ నాగ ప్రసాద్‌కు, మండల ఎంపీడీఓ కుమార్కు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ గిరిజన నాయకులు పోడియం నరేందర్, గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షుడు వజ్జ నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్‌కే దొర, మహిళా నాయకురాలు కుంజ దుర్గ, మండల జేఏసీ అధ్యక్షుడు పోలెబోయిన వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు సుతారి నాగేశ్వర రావు, పోలేబోయిన రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సమ్మయ్య, గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షుడు గొగ్గల రవి, ప్రధాన కార్యదర్శి గొగ్గల కృష్ణ, ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తోలెం రమేష్, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు ఊకే గణేష్‌లతోపాటు పలువురు ఆదివాసీ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కందిపాడులో వైద్య శిబిరం



చర్ల: ఆదివాసీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీధర్

చర్ల: మండలంలోని కందిపాడు ఆదివాసీ గ్రామంలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కొయ్యూరు ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ నేతృత్వంలో గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్ శ్రీధర్ గ్రామంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న 36 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ.. జ్వరం వస్తే వెంటనే వైద్యశాలకు రావాలని సూచించారు. వైద్య శిబిరంలో హెల్త్ సూపర్‌వైజర్ రాంప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, నర్సింహారావు, స్వరూప ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వసతి గృహంలో..

మణుగూరురూరల్: మండలంలోని రాజీవ్‌గాంధీ నగర్‌లోని మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ బాలుర పాఠశాల వసతి గృహంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి.. నివారణ మందులను పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి శివకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థినీ, విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వసతిగృహ నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, సుమ, రవి, భవాని తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ములకలపల్లి: ములకలపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నాన్‌టీచింగ్ పోస్టుల దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ సత్యనారాయణ గురువారం దో ప్రకటనలో తెలిపారు. నైట్‌వాచ్‌మెన్, వంట కుక్, స్వీపర్ కం స్కావెంజర్ పోస్టులకు ఈనెల 12వ తేదీలోగా స్థానిక ఎమ్మార్సీలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు ఎమ్మార్సీలో సంప్రదించాలని తెలిపారు.

ఆపరేషన్లు విజయవంతం

బూర్గంపాడు: బూర్గంపాడు ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు విజయవంతంగా జరిగాయని డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు తెలిపారు. 12 ఏళ్ల తరువాత బూర్గంపాడు ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. ఆపరేషన్లు పర్యవేక్షించిన డీసీహెచ్ఎస్ రవిబాబు మాట్లాడుతూ.. ఆస్పత్రిలో ఆపరేషన్‌లకు తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు.

అవగాహన కల్పించండి

చండ్రుగొండ: మునగపంట సేద్యంపై రైతులకు అవగాహన కల్పించాలని గ్రామకార్యదర్శులు, ఉపాధి సిబ్బందికి ఎంపీడీఓ బయ్యారపు అశోక్ సూచించారు. కార్యాలయంలో వారితో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మునగపంట సేద్యం చేసే రైతులకు ఉపాధి పథకం ద్వారా కల్పిస్తున్న రాయితీలను వివరించాలన్నారు. అదేవిధంగా హరితహారం నర్సరీల నిర్వహణపై సమీక్షించారు. ఎంపీఓ ఖాన్ పాల్గొన్నారు.

కాస్మోటిక్స్ పంపిణీ

చర్ల: మండలంలోని సింగసముద్రం డేకేర్ సెంటర్‌లో విద్యార్థులకు గురువారం ఖమ్మంకు చెందిన గ్రేస్ సర్వీసెస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కాస్మోటిక్స్‌ను పంపిణీ చేశారు. సెంటర్‌లోని 124 మంది విద్యార్థులకు సుమారు రూ.లక్ష విలువ చేసే సామగ్రిని మండల విద్యాశాఖాధికారి పీవీ రమణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు బీకే రెడ్డి, డేకేర్ సెంటర్ నిర్వాహకులు పూజారి లక్ష్మీనారాయణ, ప్రభుదాసు పాల్గొన్నారు.

రూ.8.40 కోట్లతో అభివృద్ధి పనులు

ములకలపల్లి: మండలంలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం రూ.8.40 కోట్ల నిధులు వచ్చినట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ములకలపల్లిలో సెంట్రల్ లైటింగ్ పనులు మొదలైన నేపథ్యంలో రోడ్డు కిరువైపులా సైడ్‌డ్రెయిన్ నిర్మాణానికి 2.5 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. పాతూరు నుంచి గుర్రాలకుంట వరకూ 3 లోలెవల్ చప్టాలపై నూతనంగా మూడు హైలెవల్ బ్రిడ్జిలు, అదేవిధంగా వీకే రామవరం శివారులో మరో బ్రిడ్జి కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. నాలుగు వంతెనలకు రూ 5.90 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. టెండరు దశ పూర్తికాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, సంక్రాంతి నాటికి గృహ ప్రవేశం జరిగేలా చేస్తామని అన్నారు. తొలుత ముత్యాలంపాడు, తాళ్లపాయ శివార్లలో నిర్మాణంలో ఉన్న హైలెవల్ వెంతెనల నిర్మాణాలను పరిశీలించారు. జనవరి నెలాఖరు నాటికి పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యేను ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. స్థానిక గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు, మెనూ అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులతో కలసి భోజనం చేశారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో స్థానం దక్కించుకున్న పదో తరగతి విద్యార్థిని గొడ్ల మైశ్రీని దుశ్శాలువతో సత్కరించారు. మెస్ చార్జీలు పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులతో కలసి కేక్ కట్ చేశారు. ప్రిన్సిపాల్ సునీత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ జత్తుల అంజి, పర్వతనేని అమర్‌నాథ్, కరుటూరి కృష్ణ, గాడి తిరుపతిరెడ్డి, కారం సుధీర్, గుంపుల రవితేజ, మేకల రాజేశ్, కుంజా రవి తదితరులు పాల్గొన్నారు.



తాళ్లపాయ శివారులో నిర్మాణంలోని బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అగ్నిప్రమాద బాధితుడికి భరోసా

దుమ్ముగూడెం: మండలంలోని పి.నారాయణరావుపేట గ్రామ పరిధిలోని నిరుపేద కుటుంబానికి చెందిన కూరం ప్రసాద్ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా కాలిపోగా.. బాధిత కుటుంబానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా స్థానిక లయన్స్ క్లబ్ ప్రతినిధి భీమవరపు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిత్యావసరాలను అందజేశారు. అలాగే ఎమ్మెల్యే ఆర్థికంగా కొంత నగదును ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ప్రభుత్వం నుంచి సహాయసహకారాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కల్లూరి ఆదినారాయణ, తోటమల్ల సుధాకర్ రావు, పిలక వెంకటరెడ్డి, కృష్ణ, సరియం సీతారాం, జాన్సన్, కూరం వెంకటేష్, ఊకే వీరభద్రం, అపక భద్రయ్య, కల్లూరి లక్ష్మి, నర్సు పాల్గొన్నారు.



బాధితుడికి నిత్యావసరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

ఆశయ సాధనకు పోరాడుదాం



గుండాల: అమరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

గుండాల: ప్రతిఘటన పోరాటంలో అమరత్వం పొందిన చంద్ర పుల్లారెడ్డి, బాటన్నల ఆశయాల సాధన కోసం పోరాడుదామని న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు కొమరం సీతారాములు, మండల కార్యదర్శి అరేం నరేష్ పిలుపునిచ్చారు. అమర వీరుల వర్ధంతి సభల సందర్భంగా మండల కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి, బాటన్న స్తూపాలపై జెండాలు ఎగరవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 8వ తేదీన కాచన పల్లి గ్రామంలో జరుడే అమరవీరుల వర్ధంతి సభ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యసారపు వెంకన్న, పర్శక రవి, గడ్డం లాలయ్య, పెండేకట్ల పెంటన్న, ఈసం మంగన్న, ఎస్ కే అజ్జర్, భానోత్ లాలు, పాయం ఎల్లన్న, వెంకన్న, పొట్టన్న, నరసన్న, కల్తి నరసింహారావు, తాటి రమేష్, కల్తీ ప్రమోద్, వాగబోయిన బుచ్చయ్య, చింత నరసన్న, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాస్‌లైన్ ఆధ్వర్యంలో..

అశ్వారావుపేటరూరల్: ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్- ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోగినపల్లి ప్రభాకర్ అన్నారు. గురువారం మండలంలోని తిరుమలకుంట గ్రామంలో అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కొర్స పోతప్ప(ధర్మన్న) స్తూపం వద్ద జెండా ఆవిష్కరించి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, కొర్సా పోతురాజు, తురం జానకమ్మ, జెడ్డి అజిత, యాట్ల శ్రీదేవి, మడకం వెంకమ్మ పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని ధర్నా

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఎస్ఎల్ఎస్ మినీ హైడల్ పవర్ ప్రాజెక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆయా కార్మికులు ప్రాజెక్టు గేటు ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు, తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొలగాని రమేష్ మాట్లాడుతూ.. పవర్ ప్లాంట్ కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు. సీపీఎం రైతు సంఘం మండల అధ్యక్షుడు యలమంచి శ్రీనివాస్, సతీష్, హుస్సేన్, ఎస్ఎల్ఎస్ పవర్ ప్లాంట్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు కె.ప్రకాష్, కార్యదర్శి నాగేశ్వరరావు, నాయకులు నగేష్, నరేంద్ర, రాజు, సతీష్, చిరంజీవి పాల్గొన్నారు.

బకాయిలు ఇప్పించాలి



భద్రాచలం ఐటీడీఏ ఎదుట దీక్షలో పాల్గొన్న నాయకులు

భద్రాచలంఅర్బన్: పీఎంహెచ్ హాస్టల్ వర్కర్ల ఆకలి కేకలపై ఎమ్మెల్యేలు స్పందించి బకాయి జీతాలు ఇప్పించే విధంగా ముఖ్యమంత్రిపై ఒత్తిడి చేయాలని సీఐటీయూ అనుబంధ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ డైలీ వేజ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ గురువారం డిమాండ్ చేసింది. ఈ మేరకు భద్రాచలం ఐటీడీఏ ఎదుట సంఘం నాయకులు గురువారం నిరాహార దీక్ష చేపట్టింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి, జిల్లా కోశాధికారి జి.పద్మ మాట్లాడుతూ.. జిల్లాలో నలుగురు గిరిజన ఎమ్మెల్యేలు ఉన్నారని, వారు స్పందించి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్, నాయకులు ఎస్.నాగరాజు, జలందర్, జ్యోతి పాల్గొన్నారు.

కొనసాగుతున్న కుటుంబ సర్వే



మణుగూరుటౌన్: సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాచలంటౌన్: సర్వే స్టిక్కర్ వేస్తున్న సిబ్బంది

పినపాక: మండలంలో గురువారం కుటుంబ సర్వేను కొనసాగింది. ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికీ వెళ్లి వారి వివరాలను నమోదు చేసుకుని ఇంటికి స్టిక్కర్లు అంటించారు. కుటుంబ సర్వేను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామనాథం పరిశీలించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి సర్వే ముమ్మరంగా జరుగుతుంది. రెండో రోజు గురువారం డీఎల్‌పీఓ సుదీర్‌కుమార్ పర్యవేక్షణలో మొత్తం 76 మంది ఎన్యూమరేర్లు, ఆరుగురు సూపర్‌వైజర్లు సర్వే చేశారు. సర్వే బృందం సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి స్టికర్ వేస్తున్నారు. సమగ్ర ఇంటింటి సర్వేలో ఎటువంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు పర్యవేక్షణాధికారి సుదీర్ కుమార్ పేర్కొన్నారు.

కరకగూడెం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే గురువారం మండలంలో రెండో రోజు కొనసాగింది. ఈ మేరకు 35 ఎన్యూమరేటర్లు, పలు గ్రామ పంచాయతీల కార్యదర్శులు సర్వేలో పాల్గొని కుటుంబాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఇంటింటికీ వెళ్లి ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి స్టిక్కర్లు అతికించారు. కాగా నలుగురు సూపర్ వైజర్లు సర్వేను తీరును పర్యవేక్షిస్తూ సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు.

రోల్‌మోడల్‌గా తెలంగాణ..

మణుగూరుటౌన్: కుల గణనతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని కూనవరం పంచాయతీలో బాయికూనవరం వద్ద సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆయన తహసీల్దార్ రాఘవరెడ్డితో కలిసి పర్యవేక్షించారు. కుటంబ వివరాలు తెలుసుకుని స్టిక్కర్ అతికించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా ఎవరికి సంక్షేమ పథకాలు అందలేదు.. ఎవరి అందాయి అనేది తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీరినాకి నవీన్, గుడిపూడి కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పరిశీలించిన ప్రత్యేకాధికారి..

దుమ్ముగూడెం: మండలంలోని నడికుడి, నందుల చెలక గ్రామాల్లో జరుగుతున్న సర్వేలో భాగంగా గృహల జాబితాను భద్రాచలం నియోజకవర్గ ప్రత్యేక అధికారి సుధీర్‌కుమార్ (డీఎల్‌పీఓ) గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్స్‌లను సర్వే తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రంజిత్‌కుమార్, ఎన్యూమరేటర్లు ఎస్జీటీ నాగమణి, ఎస్జీటీ మోహన్ తదితరులు ఉన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 భద్రాచలం ఎన్. లక్ష్మయ్య - 80742 70476
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గారాంప్రసాద్ -9000327175 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

యస్.రవిబాబు - 99516 02914
ఎన్. జయరాజు - 9652868642
కె. మధు - 97059 44416